ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
16 జూలై
2025



# ముంబాయి వెళ్లాల్సిన ... ఇండిగో విమానంలో
# ఇంజన్‌లో సాంకేతిక లోపం

## లాంజీల్లో ప్రయాణీకుల పాట్లు
## ఆ విమానంలో ప్రయాణం చేయము... వేరే విమానం అరేంజ్ చేయాలని ప్రయాణికుల డిమాండ్


**క్రభీ, రోమింగ్ న్యూస్:** థాయిలాండ్ లోని క్రభీ విమానాశ్రయం నుంచి థాయ్ కాలమానం ప్రకారం మంగళవారం రాత్రి 9.45 గంటలకు ముంబయి బయలు దేరాల్సిన విమానంలోని ఇంజన్ లో సాంకేతిక లోపం ఏర్పడింది. ఇంజన్ లో ఏర్పడిన సమస్య తీవ్రమైంది కావడంతో రాత్రి 12 గంటలకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. తిరిగి 12.30 కి అదే విమానాన్ని నడపడానికి సాంకేతిక లోపాన్ని సవరించిన ట్లు ప్రకటించారు. కాగా విమానంలోని సాంకేతిక సమస్యలు అధిగమించాక థాయ్ లాండ్ కాలమానం ప్రకారం 1.00 గంటకు విమానం బయలు దేరింది. ఐదు గంటల పాటు విమానం ఎప్పుడు బయలుదే రుతుందనే విషయంపై ఇండిగో యాజమాన్యం వారి అధికారులు స్పష్టం చేయకపోవడంతో ప్రయాణి కులు భయాందోళన చెందారు. విమానం ఇంజన్ లో టెక్నికల్ సమస్య ఏర్పడిందని ప్రకటించడంతో అ విమానంలో మేము ప్రయాణించమంటూ ప్రయాణికులు అధికారు లకు స్పష్టం చేశారు. రాత్రి 7:00 కి బోర్డింగ్ ప్రక్రియ పూర్తి చేసుకొని విమానం కోసం ఎదురుచూస్తున్నామని అందువల్ల మాకు రిఫ్రెష్ మెంట్ వసతి సౌకర్యం కల్పించాలని, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ఇండిగో అధికారులు నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో విమానాశ్రయం లాంజీలలోనే మంచినీళ్లు కూడా దొరకక అనేక ఇబ్బందులు పడ్డారు.






### క్షేమంగా ల్యాండ్ అయిన ఇండిగో...

12.47 గంటలకు బయలు దేరిన ఇండిగో విమానం. విమాన ప్రయాణం సాఫీగా సాగాలని కోరుకుంటూ గణపతి బప్పా మోరియా... జై హనుమాన్ అని స్తుతించారు.క్రభీ నుంచి థాయ్ కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి 1.05 గంటలకు బయలు దేరిన విమానంభారత కాల మా నం ప్రకారం బుధవారం ఉదయం 4.05 నిమిషా లకు ముంబాయిలో క్షేమంగా ల్యాండ్ అయింది.






## ఇసుక మాఫియాను అరికట్టి రైతులను కాపాడాలి

**- యాదగిరిగుట్ట తహశీల్దార్ ఆఫీస్ ఎదుట కాచారం, ధర్మారెడ్డిగూడెం, రఘునాథపురం, కంఠంగూడెం రైతుల ఆందోళన**

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: ఇసుక మాఫియాను అరికట్టి రైతులను కాపాడాలని ధర్మారెడ్డిగూడెం, కాచారం గ్రామాల రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం యాదగిరిగుట్టలో తహశీల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఎమ్మార్వో గణేష్ నాయక్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డిగూడెం, కాచారం గ్రామాల రైతులు మాట్లాడుతూ.. కాచారం, ధర్మారెడ్డిగూడెం, కంఠంగూడెం, నగరం, వెంకటాపురం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక పర్మిషన్లు తీసుకుని ఇష్టానుసారంగా తొవ్వేస్తున్నారని తెలిపారు. రాత్రి వేళల్లో దాదాపుగా 500 ట్రాక్టర్లతో వాగులోంచి ఇసుక తోడి వేరే చోట డంప్ చేసుకుని అక్రమ వ్యాపారానికి తెరలేపారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సప్లయ్ చేయడం కోసం తహశీల్దార్ల నుండి పర్మిషన్లు తీసుకుని ఇష్టానుసారంగా వాగులోంచి ఇసుకను తోడి ధనార్జనే లక్ష్యంగా అక్రమ ఇసుక దందాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వాగులో ఇసుకను ఇష్టానుసారంగా తోడేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి బావులు, బోర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇసుక పర్మిషన్లు ఇవ్వడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లేశం, శ్రీనివాస్, యాదగిరి, సత్తయ్య, లక్ష్మయ్య, నర్సింహులు, వెంకటస్వామి, దామోదర్ తదితరులు ఉన్నారు.

## క్షేత్రపాలకుడికి 'ఆకుపూజ'

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆలయ క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి ఆకుపూజను అర్చకులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. కొండపైన విష్ణుపుష్కరిణి పక్కన ఉన్న హనుమాన్ టెంపుల్ లో ఆంజనేయుడి మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట స్వామివారి మూలవిరాట్ ను ప్రత్యేక జలంతో శుద్ధి చేసి మన్యసూక్త పారాయణాలతో అభిషేకం చేశారు. సింధూరంతో పాటు పలు రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాలు, పూల మాలలతో ఆంజనేయస్వామిని అందంగా అలంకరించి నాగవల్లి దళార్చన నిర్వహించారు. ప్రత్యేకంగా తెప్పించిన తమలపాకులతో స్వామివారిని అర్చించారు. అనంతరం హనుమంతుడికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటిపండ్లను నైవేద్యంగా సమర్పించి భక్తులకు పంపిణీ చేశారు. మరోవైపు ఆలయంలో నారసింహుడికి నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపుసేవతో మ-ుగిశాయి. ఇక భక్తులు జరిపించిన పలు రకాల పూజలు, నిత్య కైంకర్యాల ద్వారా మంగళవారం ఆలయానికి రూ.12,96,792 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.



## బడిపిల్లలకు మొబైల్ నిషేధం...
### ప్రధాని మోదీ నిర్ణయంపై హర్షం
### లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ సంపూర్ణ మద్దతు.



**హైదరాబాద్-రోమింగ్ న్యూస్ :** బడిపిల్లలకు మొబైల్ ఫోన్‌ల వినియోగాన్ని నిషేధిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న కీలక నిర్ణయం, దీనికి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు సంయుక్తంగా బాధ్యత వహించాలని సూచించడం దేశవ్యాప్తంగా విస్తృతంగా స్వాగతించబడుతోంది. ముఖ్యంగా, విద్యారంగ నిపుణులు, పాఠశాలల నిర్వాహకులు ఈ నిర్ణయాన్ని దూరదృష్టితో కూడిన అడుగుగా అభివర్ణిస్తున్నారు. ఈ నేపథ్యంలో, దిల్సుఖ్‌నగర్‌లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ అధినేత డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రధాని నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. సాంకేతికత శరవేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో, మొబైల్ ఫోన్‌లు పిల్లల ఏకాగ్రతను దెబ్బతీసి, వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతున్నాయన్న ఆందోళనలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసలవడం, నిద్రలేమి, కంటి సమస్యలు, సామాజిక వికాసం కొరవడటం వంటి అనేక సమస్యలు మొబైల్ ఫోన్ల అతివినియోగం వల్ల తలెత్తుతున్నాయి. ప్రధాని మోదీ తీసుకున్న ఈ నిర్ణయం విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించడానికి, తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలపై ఏకాగ్రతను పెంచుకోవడానికి ఎంతగానో దోహదపడుతుంది. అంతేకాకుండా, తోటి విద్యార్థులతో నేరుగా సంభాషించడం ద్వారా సామాజిక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, ఆటపాటల్లో చురుకుగా పాల్గొనడానికి ఈ నిర్ణయం కీలకమని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రధాని నిర్ణయంపై లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... "ప్రధానమంత్రి మోదీ తీసుకున్న ఈ నిర్ణయం అత్యంత ప్రశంసనీయం. ఇది కేవలం ఒక నియంత్రణ మాత్రమే కాదు, బాలల భవిష్యత్తును సురక్షితంగా, ఉజ్వలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో తీసుకున్న ఒక దూరదృష్టితో కూడిన చర్య. పాఠశాల వాతావరణం కేవలం అకడమిక్ అంశాలకే పరిమితం కాకుండా, పిల్లల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి, ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాదులు వేసే ప్రదేశంగా మారాలి. మొబైల్ ఫోన్‌ల వల్ల పిల్లలు బయటి ప్రపంచానికి దూరమై, వారిలోని సృజనాత్మకత తగ్గుతోంది. ఈ నిర్ణయం వల్ల పిల్లలు పుస్తకాలతో, ఆటపాటలతో ఎక్కువ సమయం గడపడానికి అవకాశం లభిస్తుంది. దీనిని అమలు చేయడంలో పాఠశాలలు, తల్లిదండ్రులు పూర్తి స్థాయిలో సహకరించాలి," అని అన్నారు. ఈ చర్యతో, పాఠశాలలు కేవలం జ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా కాకుండా, బాధ్యతాయుతమైన, విలువలతో కూడిన పౌరులను తీర్చిదిద్దే సంస్కృతికి నాంది పలుకుతాయని ఆశిస్తున్నారు. డిజిటల్ యుగంలో పిల్లలకు సాంకేతికతపై అవగాహన ఉండాలి, కానీ దానిని ఎలా నియంత్రించాలో, ఎప్పుడు ఉపయోగించాలో నేర్పించడం తల్లిదండ్రులు, విద్యాసంస్థల ఉమ్మడి బాధ్యత. ఈ నిర్ణయం ఆ దిశగా ఒక సానుకూల విప్లవానికి దారితీయాలని ఆకాంక్షిద్దామని డాక్టర్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




**భువనగిరి, రోమింగ్ న్యూస్:** TA PRPA సంఘ రాష్ట్ర కమిటీఆదేశానుసారము యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ,జిల్లా కలెక్టరేట్ ముందు "ధర్నా" నిర్వహించి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ జగన్మోహన్ ప్రసాద్ కు మెమొరండం ఇచ్చారు. ఇట్టి మెమొరండమును ప్రధానమంత్రి మోడీ కార్యాలయానికి పంపించాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సహాధ్యక్షురాలు లింగ అరుణమ్మ గారు,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు,,అధ్యక్షులు కడారు రమేష్ బాబు ,, దాసరి అంజయ్య, కోశాధికారి యామగాని బుగ్గయ్య,, ,డి శకుంతల,, జే . భాస్కర్ రెడ్డి ,, సోమయ్య,,గుండు జగన్మోహన్,, లక్ష్మీనారాయణ ,,ఒగ్గు క్రిస్టోఫర్ ,, జె. సుబ్రహ్మణ్య శర్మ,, జే .యాదిరెడ్డి,, . రామనర్సయ్య,,. బుచ్చిరెడ్డి,, శ్రవణ్ కుమార్ ,, బుర్రా ఆంజనెయలు,, భాస్కర్ రెడ్డి,, సోమయ్య ,, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుండి ఈ ధర్నా కార్యక్రమానికి విచ్చేసి ,దిగ్విజయం చేసిన జిల్లా కమిటీ సభ్యులు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా, యాదాద్రి భువనగిరి జిల్లా ( TAPRPA) పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

## కార్మికుడిని పరామర్శించిన బండ్రు శోభారాణి

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట మండలం తాళ్లగూడెం గ్రామానికి చెందిన గుజ్జ బాలరాజు అనే కార్మికుడికి పెద్దకందుకూరు ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీ(పీఈఎల్)లో జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న విమెన్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి.. కార్మికుడు చికిత్స పొందుతున్న సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ కు మంగళవారం వెళ్లి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి కార్మికుడి హెల్త్ కండీషన్ గురించి అడిగి తెలుసుకున్నారు.



